జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 4 | జులై | 2025 • పేజీలు : 4



# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అమలు...

- రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- వేపకుంట్ల లో సీసీ రోడ్లు, డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

**రఘునాథపాలెం, ప్రజాజ్యోతి:** అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, గురువారం రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు 50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ ల నిర్మాణ

మిగతా 2 లో...



# ఖమ్మం నగరానికి ధీటుగా... మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**పాలేరు, జూలై 3, ప్రజాజ్యోతి:** నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం కూసుమంచిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన

మిగతా 2 లో...

# వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- మున్నేరు నది ఖమ్మం నగరానికి ప్రమాద హెచ్చరికల ఎస్.ఓ.పి. సిద్ధం
- 3 నెలల పాటు నీటి వనరుల రిపోర్టింగ్ షెడ్యూల్ తయారు చేయాలి
- విపత్తుల సన్నద్దతపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలని, ఆ దిశగా పటిష్ట వ్యవస్థను జిల్లాలో ఏర్పాటు చేయాలని

మిగతా 2 లో...



• అధికారుల నిర్లక్ష్యమా? • అయోమయ స్థితిలో మండల ప్రజానీకం? • తిరుమలాయపాలెం రెవిన్యూ అధికారులే ఆజ్యం పోస్తున్నారంటూ ఆరోపణలు... • ఇసుక మాఫియా తో తిరుమలాయపాలెం రైతువేదికలో సంబంధిత అధికారుల సమావేశం. • పాలేరు వాగును ఇసుక మాఫియాకు కట్టబెట్టేందుకు రెవిన్యూ సిబ్బంది ట్రాక్టర్ డ్రైవర్లకు టోకెన్లు. • ఇసుక ట్రాక్టర్లకు అనుమతులు ఇవ్వద్దని రైతులు గగ్గోలు. • అసలు ఇసుక రీచ్ లే లేని చోటు, డ్రై ఏరియా లో అనుమతులు ఎలా ఇస్తారు. • ఇసుక రవాణా అరికట్టడం పక్కన పెట్టి...వారికి అనుమతులు ఇచ్చేందుకే ప్రాధాన్యత. • ఇసుక అక్రమ రవాణాపై..జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని ఆశ్రయించిన బానోత్ రవి.

2 లో..



# యధావిధిగా... ఇసుక అక్రమ రవాణా

## అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అమలు...



(మొదటి పేజీ తరువాయి...)
పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.తొలి విడతలో గుడిసెల్లో ఉన్న నిరుపేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, ఇంకా ఎవరైనా గుడిసెలలో ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు రాని పక్షంలో ప్రతిపాదనలు అందించాలని వెంటనే మంజూరు చేస్తామని, దశల వారీగా మిగిలిన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు.గ్రామంలో గుడిసెలో ఉంటున్న వారి ఫోటోలు తీసుకొని రావాలని మంత్రి తెలిపారు.గ్రామంలో నిరుపేదలైన అర్హులకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ అశోక్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, వేపకుంట్ల గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద ఉధృతి అంచనాలను సమర్ధవంతంగా అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)
జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల సన్నద్ధతపై సంబంధిత అధికారులతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విపత్తుల గురించి మనకు ఎంత త్వరగా తెలిస్తే అంత త్వరగా ప్రజల సంరక్షణకు చర్యలు తీసు కోవచ్చని అన్నారు. వరద అంచనా వ్యవస్థ కట్టుదిట్టంగా పని చేయాలని, నీటి వనరుల్లో నీటి నిల్వలు, పైన ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షాలు, వస్తున్న వరద వివరాలను నీటి పారుదల శాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. భద్రాచలంలో వరద ఉధృతి సంబంధించి పకడ్బందీ వ్యవస్థ ఉందని, భద్రాచలం వద్ద వరద వివరాలు ప్రతి గంటకు తెలుస్తాయని, ఆ దిశగా ఖమ్మం జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వరద ఉధృతి ఎప్పటికప్పుడు సమర్థవంతంగా అంచనా వేయాలని అన్నారు.తీర్థాల, మున్నేరు, ఆకేరు, తదితర వాటి వద్ద నీటి ప్రవాహం, నీటి నిల్వ ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో అవసరమైన చోట వాటర్ గేజ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గత వరదలను దృష్టిలో ఉంచుకొని మన జిల్లాకు వరద ఎంత వస్తుంది అనే సమాచారం ముందుగానే అందేలా చూడాలని, దీనికి సంబంధించి బాధ్యతలను నీటిపారుదల శాఖకు అప్పగిస్తూ మెమో జారీ చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారు చేసి, ప్రతి నీటి వనరుల పరిస్థితులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. వాటర్ గేజ్ జిల్లాలో ఎక్కడ పెడ్తారు వంటి వివరాలను, రాబోయే 3 నెలల పాటు రిపోర్టింగ్ షెడ్యూల్ సిద్దం చేసి సోమవారం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రజలకు కమ్యూనికేషన్ చాలా వేగంగా జరగాలని అన్నారు. మున్నేరు నది ఖమ్మం నగరానికి మొదటి,రెండవ, మూడవ ప్రమాద హెచ్చరికలు ఎప్పుడు జారీ చేయాలి, ఏ హెచ్చరిక సమయంలో ఏ ప్రాంతాలు ముంపుకు గురవుతాయి, ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఎస్.ఓ.పి. సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద విపత్తు నిర్వహణ బాధ్యత అధికంగా రెవెన్యూ వ్యవస్థపై ఉంటుందని,అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న నీటి వనరులను పరిశీలించి తెగిపోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఇ. ఎం. వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం,ఖమ్మం ఆర్డిఓ జి. నరసింహారావు, ఇర్రిగేషన్ డి.ఇ. లు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసిల్దార్ లు సైదులు,రాంప్రసాద్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మం నగరానికి ధీటుగా...

# మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి...)
రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యా తండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మా ణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం – కోదాడ, కూసుమంచి, నేల కొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తు న్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్దిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీని వాసరెడ్డి మాట్లాడుతూ కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నా రు. కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, త్రాగు నీటి సరఫరా సమస్యలు పరిష్కరించా మని, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు.గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చు కున్నామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలను మంజూరు చేసు కున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు.గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజ కవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచే స్తుందన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ. కోక్య నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్ర తినిధులు, అధికారులు, జిల్లా నాయకులు మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# యధావిధిగా ఇసుక అక్రమ రవాణా

**తిరుమలాయపాలెం, జూలై 3, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలో అక్రమ ఇసుక దందా? కారకులెవ్వరు అక్రమ దందాని కొనసాగిస్తారా? కొన సాగుతుందని ట్రాక్టర్లకు అధికారుల అండదండలు భారీగానే లభిస్తున్నాయని స్పష్టమవుతుంది. తిరుమలాయపాలెం రెవెన్యూ అధికారుల సౌజన్యంతో భారీగానే ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. మరోవైపు రెవెన్యూ మొట్టమొదటి అధికారి కూడా అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి సిఫార్సులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి. ముఖ్యంగా ముజాహిద్ పురం గ్రామంలోని "ఓ మాజీ" కి మండలంలోని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడి సిఫార్సులు ఉండటంతో చర్యలకు దూరంగా ఉన్నారనే ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి..

### ఇందిరమ్మండ్ల పేరుతో అక్రమ ఇసుక దందా

ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజలు తలదాచుకోవడానికె అయినా ఇదే అదునుగా భావించిన అక్రమ ఇసుక ట్రాక్టర్ల యజమానులకు మాత్రం కాసుల వర్షం కురిపిస్తుంది. అక్రమ ఇసుక రవాణా కఠిన తరం చేస్తున్నామని చెప్తూనే రెవిన్యూ అధికారులు వారికి పరోక్షంగా సహకరిస్తున్నారని అర్థమవుతుంది. కాకరవాయి, ముజాహిద్ పురం, సోలిపురం, మూల మగ్రి తండ పాలేరు వాగు (డ్రై ఏరియా)నుంచి అసలు ఇసుక అక్రమ రవాణాపై చర్యలు లేని తిరుమలాయపాలెం రెవిన్యూ గా రికార్డు సొంతం చేసుకుందనే చెప్పాలి. అధికారులు కూడా అక్రమ ఇసుక మాఫియా జోలికి వెళ్లకూడదని దృఢ నిశ్చయంతో విధులు నిర్వర్తిస్తున్నారని అనుమానాలు లేకపోలేదు. రెవెన్యూ అధికారులు తిరుమలాయపాలెం రైతు వేదికలో ఇసుక మాఫియా ట్రాక్టర్ల యజమానులతో రహస్య సమావేశం నిర్వహించి వారితో ఎటువంటి చర్యలు తీసు కుంటామని చెప్పారో కానీ ట్రాక్టర్ యజమానులు బండి నెంబర్ పెట్టుకుని ఫుల్ రైట్స్ తో ఇసుక తరలించొచ్చు అనే భావన ఇసుక ఓనర్లలో కనిపిస్తుంది. ఈ వ్యవహారం అంతా జిల్లా కలెక్టర్ కు తెలిసే జరుగుతుందా లేదా..? అనే ఆరోపణలు లేకపోలేదు..? జవాబుదారీగా ఉండవలసిన రెవెన్యూ అధికారులు వివరణ కోసం ఫోన్లు చేసిన అ, ఆ –ఇ, ఈ లతో సరిపెట్టుకునే సమాధానం చెబుతున్నారు..?మరోవైపు భూగర్భ జలాలు అడుగంటి పోతుంటే రైతులను గాలికి వదిలేసి ఇసుక అక్రమ రవాణాకు ఆజ్యం పోసేందుకు ప్రభుత్వ పెద్దల పలుకుబడి ఉందనే సమాచారం..అందుకే అక్రమ ఇసుక మాఫియాను ప్రోత్సహించడంలో తిరుగులేని ప్రభుత్వ అధికారులు మండలంలో ఉన్నారని చెప్పవచ్చు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వ అధికారులు అడ్డుపడుతున్నట్లు అక్రమ ఇసుక మాఫియా తో తేట తెల్లమవుతుంది.

### అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని.. జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.

ముజాహిద్ పురం, కాకరవాయి, మూలమగ్రి తండా పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలింపును తక్షణమే అరికట్టాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి తిరుమలాయపాలెం మండలం బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు బానోత్ రవి ఫిర్యాదు చేశాడు. కాకరవాయి, ముజాహిద్ పురం, మూల మగ్రి తండా శివారులో ప్రవహిస్తున్న పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండటంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, డ్రై ఏరియా నుంచి ఇసుక తరలించకూడదని జిల్లా కలెక్టర్ కు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.మండల తాసిల్దార్, పోలీస్, మైనింగ్ అధికారులు కూడా వారికీ పరోక్షంగా సహకరిస్తున్నారాని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# వరద ముప్పు ఉన్న లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక వర్షాల నేపథ్యంలో వరద ముప్పు ఉన్న లోతట్టు ప్రాంతాల్లో గురువారం మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్,వార్డు ఆఫీసర్, వాలంటీర్స్,, సంబంధిత డివిజన్ కార్పొరేటర్లతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నీటిమట్టం ఎంత మేర పెరిగితే ముంపు పరిస్థితులు ఏర్పడతాయన్న విషయాన్ని వారితో సమీక్షించి, అవసరమైన జాగ్రత్తలు మరియు అప్రమత్తత చర్యలపై చర్చించారు. నీటిమట్టం పెరిగే అవకాశాన్ని ముందుగానే గుర్తించి, ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల్లో వాలంటీర్లను మోహరించడంతో పాటు, స్థానిక ప్రజలకు అవసరమైన సమాచారం అందించేందుకు సమాయత్తం కావాలన్న సూచనలు ఇచ్చారు.ఇటువంటి పరిస్థితుల్లో బాధితులకు సహాయక చర్యలు వేగంగా అందేలా అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలుచేపట్టాలని స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

## మందపాటి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, పొంగులేటి మాధురి



**సత్తుపల్లి జూలై3(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి వారి మాతృమూర్తి మందపాటి కోటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. గురువారం ఆమె దశదినకర్మ కావడంతో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి సతీమణి మాధురి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కోటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్,రఫీ,యునిస్, వినుకొండ కృష్ణ,విజయ సారధి రెడ్డి, వంగరి రాకేష్ గఫర్, తోట సుజలా రాణి, దూదిపాళ్ల రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

## యూరియా స్థానిక రైతులకే విక్రయించాలి

- అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు.
- రైతులు నానో యూరియా పై అవగాహన కల్పించాలి.



**నేలకొండపల్లి, జులై 3 ప్రజా జ్యోతి :**యూరియా ను స్థానిక రైతులకే విక్రయించాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో డీలర్లు తో గురువారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...ఎరువుల ను అధిక ధరలకు విక్రయించటం, ఇరత ప్రాంతాల వారికి విక్రయించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విక్రయాల పై రిజిష్టర్లు లో తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం పైనంపల్లి గ్రామంలో నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించారు. నానో యూరియా వలన రైతులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. భూమి ని కాపాడుకోవచ్చునని అన్నారు. నానో పద్ధతి ద్వారా పిచికారి చేస్తే అనేక ప్రయోజనాలు ఉన్నట్లు తెలిపారు. నానో యూరియా పై గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ధీరావత్ రాధాకృష్ణ మూర్తి, గెల్లా వెంకటేశ్వరరావు. రామలక్ష్మడు, సీఈవో లు ఖమ్మం వెంకటేశ్వర్లు, జగదీష్, నాగేశ్వరరావు, రైతు ప్రతినిధులు వేనేపల్లి నాగేశ్వరరావు. భాస్కర్ రెడ్డి, వై.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు చేపట్టాలి

- టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు.



**నేలకొండపల్లి, జూలై 13 ప్రజా జ్యోతి:**ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు డిమాండ్ చేశారు. మండలం లోని వివిధ గ్రామాల పాఠశాలలో గురువారం సంఘం సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఖాళీలు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మరియు స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్స్ ను ప్రభుత్వం చేపట్టాలని కోరారు. ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని కోరారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ను స్థాపించి ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ప్రయత్నంను ప్రభుత్వం విరమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు భాగ్యలక్ష్మి , జ్యోతి, మండల అధ్యక్షుడు పి.గోవిందరావు, బీ.రామారావు, అనిల్, చీనా, రామారావు తదితరులు పాల్గొన్నారు.

### పారదర్శకంగా సర్దుబాటు చేపట్టాలి....

ఉపాధ్యాయులు సర్దుబాటు ను పారదర్శకంగా చేపట్టాలని టీఎస్` యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రంజాన్ డిమాండ్ చేశారు. మండలం లోని సంఘం సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే సర్దుబాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శిలు జ్యోతి, తొర్తి గురవయ్య, అరవిందుకుమార్, వేణు, షరీఫ్, అరుణ, మురళీ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, పొంగులేటి మాధురి



**సత్తుపల్లి జూలై3(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ల ముద్దుల కూతురు ఆశా గత కొన్ని సంవత్సరాల క్రితం మృతిచెందినారు. గురువారం ఆమె వర్ధంతి వేడుకలను పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సమాధి దగ్గిర ఆమెకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ఆమె వర్ధంతి వేడుకలను స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వారి సతీమణి మాధురి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె జ్ఞాపకార్థం క్యాంప్ కార్యాలయంలో మొక్కల నాటి నీరు పోసినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా,రఫీ,దొడ్డా శ్రీనివాసరావు, తోట సుజలరాణి, గఫార్,వంగరి రాకేష్, పల్లె రామకృష్ణ, గంధ్ర విజయసారధి రెడ్డి, వినుకొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భయ్యా ప్రసాద్ మృతికి మట్టా నివాళి



**సత్తుపల్లి జూలై3(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని తుమ్మూరి రామారావు రోడ్ లో గల భయ్యా ప్రసాద్ అనారోగ్యంతో గురువారం మృతి చెందినారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కోయచలక ( రేగులచలక) నుండి కామంచికల్ రోడ్డు పనులు ప్రారంభం



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** ఈరోజు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు సహకారంతో కోయచలక నుండి కామంచికల్ రోడ్డువరకు ఉభయ గ్రామాల మాజీ ఉపసర్పంచులు ఎండపల్లి సత్యం చెరుకూరి పూర్ణచంద్ర రావు, పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెరుకూరి సీతారాములు, మాజీ సర్పంచ్ మేళ్లచెరువు రాంప్రసాద్, మాదంశెట్టి హనుమంతరావు .అమర అప్పారావు,ఎండపల్లి జగన్ మోహన్ రావు, భూషయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు తుమ్మల నాగేశ్వరావు ధన్యవాదాలు తెలియజేసినారు

## పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం లో రాష్ట్ర వ్యవసాయ శాఖా తుమ్మల నాగేశ్వరావు,ఆదేశాల మేరకు పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామానికి 120 ఇందిరమ్మ ఇండ్లు మంజురు కావడం జరిగింది. ఈ సందర్బంగా మంజూరు పత్రాలు అందుకున్న దేవ్వళ్ళ జ్యోతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ.ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి రాంబాబు గ నిర్మాణం యొక్క నియమాలను తెలిపారు. అనంతరం ఇంటి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్ మరియు గ్రామం పెద్దలు పాల్గొని భూమి పూజ చేసారు.



# కేంద్ర మంత్రి, ఎంపీలకు ఘన సత్కారం

- ఎంపీ వద్దిరాజు గ్రానైట్ జ్ఞాపికల బహూకరణ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబేలతో పాటు ఆ శాఖ పార్లమెంటరీ సలహా సంఘం సభ్యులకు ఘనమైన సత్కారం లభించింది. గురువారం రంగారెడ్డి జిల్లాలోని కన్హా శాంతివనంలో బొగ్గు, గనుల శాఖ పార్లమెంటరీ సలహా మండలి సమావేశం మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన మంత్రులు,ఎంపీలకు సింగరేణి యాజమాన్యం ఆతిథ్యం ఇచ్చింది. తెలంగాణలో ప్రత్యేకించి హైదరాబాద్ సమీపంలో తొలిసారిగా జరుగుతున్న సమావేశం కావడంతో హాజరైన సభ్యులకు రాజ్యసభ ఎంపీ, సలహా సంఘం సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో గ్రానైట్ జ్ఞాపికలు బహుకరించారు. తన సొంత గ్రానైట్ క్వారీ నుంచి సేకరించిన నల్లరాయి పై మంత్రులు,ఎంపీల చిత్రాలను కార్వింగ్ చేయించి, వాటిని జ్ఞాపికల రూపంలో బహుకరించారు. ఎంపీ రవిచంద్ర విదేశీ పర్యటనలో ఉండటం చేత ఆతిథ్య సంస్థ సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ వాటిని మంత్రులు, అతిధులకు బహుకరించారు. గ్రానైట్ రాయిపై ప్రత్యేకంగా రూపొందించిన చిత్రాలను చూసి మంత్రులు, అతిథులు ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా వారు ఎంపీ రవిచంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. వీటితో పాటు అతిథులకు తిరుమల శ్రీవారి ప్రసాదాన్నికూడా ఎంపీ రవిచంద్ర ఆధ్వర్యంలో మంత్రులు, ఎంపీలు, మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులకు అందజేశారు.

# మంత్రి తుమ్మలను కలిసిన సీఐ టి.శ్రీహరి



**సత్తుపల్లి జూలై3(ప్రజా జ్యోతి) :** పట్టణ సిఐగా ఖమ్మం మహిళ పోలీస్ స్టేషన్ నుంచి సత్తుపల్లి పట్టణ సిఐగా బదిలీ అయిన తుమ్మలపల్లి శ్రీహరి గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగృహం అయిన గండుగులపల్లి లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అభినందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించి, సమాజాన్ని మంచి మార్గం లో నడిపించాలని సూచించారు.

# ఇందిరమ్మఇండ్లు లబ్ధిదారుల నోములలో చిరునవ్వు చూస్తున్న.... ఎమ్మెల్యే రాగమయి

- అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి స్టేట్ లో రికార్డు సృష్టిద్దాం... ఎమ్మెల్యే
- నియోజకవర్గంలో 3500 ఇందిర ఇండ్లు మంజూరు.
- 10 ఏళ్లలో బిఆర్ఎస్ ఇచ్చింది కేవలం 1200 ఇండ్లు మాత్రమే.



**సత్తుపల్లి జూలై3(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 5,6,7,8,18,19,20 వార్డుల లో మంజూరు పత్రాలను బుధవారం రాత్రి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలనలో కేవలం 1200 ఇండ్లు మాత్రమే మంజూరు చేయించిందని, సత్తుపల్లి మండలానికి 142 ఇండ్లు మాత్రమే మంజూరు చేసిందని, అవి కూడా అస్తవ్యస్తంగా,డ్రైనేజీ లేక, మురికి నీరు పోక,రోడ్లు లేక, ప్రజలు తప్పని పరిస్థితుల్లో ఆ ఇంటిలో నివసిస్తున్నారని, స్వయంగా నాతో వ్యక్తం చేశారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలన ఏర్పడిన రెండు సంవత్సరాల లోపు నియోజకవర్గంలోని ప్రజలకు 3500 మంజూరు చేపించి, నిర్మాణ ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తుంటే వారి నోములో ఆనందం వెదజల్లుతుందని, ఇంతకుమించి ప్రజల నుంచి నేను కోరుకునేది ఏముంది అని ఆనందం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలలో ఒక పెన్షన్ తప్ప మిగిలినవి మొత్తం అమలు చేస్తున్నామని,నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజలో సంక్షేమ పథకాలతో నడిపిస్తున్న రథసారథులు సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలకు అభినందన తెలిపారు. నియోజకవర్గంలోని అత్యధిక ఇండ్ల నిర్మాణం చేపట్టి రాష్ట్రంలోనే ఒక రికార్డు సత్తుపల్లి ఘనత చూపించాలని అన్నారు. నిర్మాణ పూర్తయిన వెంటనే ఇంకా మంజూరు చేయించి నిరుపేదలకు కచ్చితంగా అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, తోట సుజలా రాణి, చల్లగుండ్ల కృష్ణయ్య, వినుకొండ కృష్ణ రామారావు రఫీ, యూనిస్,ఉడతనేని అప్పారావు, నీరుడు రాజేష్, గంధ్ర విజయ సారధి రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రతీ కుటుంబంకు మంత్రి అండగా ఉంటారు



**నేలకొండపల్లి, జులై 3 ప్రజా జ్యోతి :**ప్రతీ కుటుంబం కు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి 15 చెందిన పలు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున పీఎస్ఆర్ ట్రస్టు నుంచి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం లో పెద్ద కొడుకు గా మంత్రి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. మంత్రి చొరవ తో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ను లబ్దిదారులు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా హైద్రాబాద్ లో శుక్రవారం జరిగే కాంగ్రెస్ సభ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు,దండా పుల్లయ్య,నర్సయ్య, పెంటమళ్ల పుల్లమ్మ, కొమ్మినేని పుష్పావతి, మేకల వెంకటేశ్వర్లు, బొడ్డు బొందయ్య, యం.వెంకన్న, కడియాల నరేష్ గరిడేపల్లి రామారావు, కడియాల శ్రీనివాసరావు, బండారుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోట్రు జన్మదిన వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ భాగం నీరజచౌదరి



**కల్లూరు జూలై 03(ప్రజా జ్యోతి) :** మున్సిపాలిటీ పరిధిలో గల వ్యవసాయ మార్కెట్ యార్డులో యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ల ప్రధాన అనుచరులు గ్రామ యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్రు చక్రి జన్మదిన వేడుకలను గురువారం అభిమానుల నడుమ జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి,స్వీట్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ ప్రైవేటు దవాఖానాలలో రోగులకు పండ్లు రొట్టె అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు వేణుగోపాల స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దారా రంగా యర్ర బోయినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దంపతుల ప్రధాన అనుచరులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోట్రు అర్జునరావు,దొడ్డపునేని శ్రీనివాసరావు మట్టా ప్రధాన అనుచరులు యర్రబోయినపల్లి యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటా పుల్లయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నానో యూరియా నానో డిఏపి పై రైతులకు అవగాహన కల్పించాలి

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి. పుల్లయ్య

**పాలేరు జులై 3 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో ఎరువులు , పురుగుమందులు మరియు విత్తన డీలర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ విత్తన చట్టం పురుగుమందుల చట్టం ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్లకు లోబడి వ్యాపారం చేయాలని, నిబంధనలను ఎవరు అతిక్రమించవద్దని సూచించారు. రైతులకు నానో యూరియా నానో డీఏపీ పై అవగాహన కల్పించాలని , వాటి ద్వారా కలిగే ఉపయోగాలను రైతులకు వివరించాలని సూచించారు. ఎరువుల డీలర్లు అందరూ తప్పనిసరిగా రైతు వారీగా యూరియా రిజిస్టర్లు పొందుపరచాలని సూచించారు. ఎరువుల విక్రయం కేవలం పీవోఎస్ మెషిన్ వారే మాత్రమే జరపాలని సూచించారు. అనంతరం కూసుమంచి మండల వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల వారీగా నమోదు పూర్తి చేయాలని సూచించారు. పామాయిల్ సాగుకు రైతులను ప్రోత్సహించాలని, క్లస్టర్ వారిగా ఇచ్చిన టార్గెట్ ను సరిగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారి. రామడుగు. వాణి, టెక్నికల్ ఏవో శ్రీమతి అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు డీలర్లు పాల్గొన్నారు.

